# 1 సమూయేలు 9వ అధ్యాయము

1 అఫియకు పుట్టిన బెకోరతు కుమారుడైన సెరోరుకు జననమైన అబీయేలు కుమారుడగు కీషు అను
బెన్యామీనీయుడొకడుండెను. అతడు బహు సౌందర్యముగల యౌవనుడు, ఇశ్రాయేలీయులలో అతనిపాటి
సుందరుడొకడును లేడు. అతడు భుజములు మొదలుకొని పైకి ఇతరులకంటె ఎత్తుగలవాడు.। సౌలు తండ్రియై
కీషుయొక్క గార్దభములు 3 తప్పిపోగా కీషు తన కుమారుడైన సౌలును పిలిచి – మన దాసులలో ఒకని తీసికొనిపోయి
గార్ధభములను వెదకుమని చెప్పెను.। అతడు పోయి ఎఫ్రాయిము 4 మన్యము తిరిగి షాలిషాదేశమున సంచరింపగా
అవి కనబడలేదు. తరువాత వారు షయలీము దేశమును దాటి సంచారము చేసిరిగాని అవి కనబడకయుండెను.
బెన్యామీనీయుల దేశము సంచరించి చూడగా అవి దొరకలేదు.। అయితే వారు సూపు దేశమునకు వచ్చినప్పుడు
5 – మనము తిరిగి వెళ్లుదము రమ్ము, గార్ధభముల కొరకు చింతింపక, నా తండ్రి మనకొరకు విచారపడునేమోయని
సౌలు తన యొద్దనున్న పనివానితో అనగా । వాడు – ఇదిగో ఈ పట్టణములో దైవజనుడు ఒకడున్నాడు, 6 అతడు
బహు ఘనుడు, అతడు ఏ మాట చెప్పునో ఆ మాట నెరవేరును. మనము వెళ్లవలసిన మార్గమును అతడు మనకు
తెలియజేయునేమో అతని యొద్దకు వెళ్లుదము రండని చెప్పెను.। అందుకు సౌలు 7 మనము వెళ్లునెడల ఆ
మనిషికి ఏమి తీసికొనిపోవుదుము? మన సామాగ్రిలోనుండు భోజనపదార్ధములు సరిపోయినవి; ఆ దైవజనునికి
బహుమానము తీసికొని పోవదుము? మన సామాగ్రిలోనుండు భోజనపదార్థములు సరిపోయినవి; ఆ దైవజనునికి
బహుమానము తీసికొనిపోవుటకు మనకేమియు లేదు అని తన పనివానితో చెప్పి మనయొద్ద ఏమియున్నదని
అడుగగా । వారు సౌలుతో 8 చిత్తగించుము, నా యొద్ద పావు తులము వెండి కలదు. మనకు మార్గము
తెలియజెప్పినందుకై దానిని ఆ దైవజనుని కిత్తుననెను.। ఇప్పుడు ప్రవక్తయను పేరు నొందువాడు 9 పూర్వము
దీర్ఘదర్శి యనిపించుకొనెను. పూర్వము ఇశ్రాయేలీయులలో దేవుని యొద్ద విచారణచేయుటకై ఒకడు బయలుదేరిన
యెడల – మనము దీర్ఘదర్శికుని యొద్దకు పోవుదము రండని జనులు చెప్పుకొనుట వాడుక.। సౌలు – నీ మాట
10 మంచిది, వెళ్లుదము రమ్మనగా । వారు దైవజనుడుండు 11 ఊరికిపోయిరి. ఊరికి ఎక్కిపోవుచుండగా నీళ్లు
చేదుకొనుటకై వచ్చిన కన్యకలు తమకు కనబడినప్పుడు – ఇక్కడ దీర్ఘదర్శికుడున్నాడా యని అడిగిరి. 12 అందుకు
వారు – ఇదిగో అతడు మీ యెదుటనే యున్నాడు, త్వరగా పోయి కలిసికొనుడి; యీ దినముననే అతడు ఈ
ఊరికి వచ్చెను. నేడు ఉన్నతస్థలమందు జనులకు బలి జరుగును గనుక 13 ఊరిలోనికి మీరు పోయిన
క్షణమందే, అతడు భోజనము చేయుటకు ఉన్నతమైన స్థలమునకు వెళ్లక మునుపే మీరు అతని కనుగొందురు;
అతడు రాక మునుపు జనులు భోజనము చేయరు; అతడు బలిని ఆశీర్వదించిన తరువాత పిలువబడినవారు
భోజనము చేయుదురు, మీరు ఎక్కిపొండి; అతని చూచుటకు ఇదే సమయమని చెప్పిరి. 14 వారు ఊరిలోనికి
రాగా ఉన్నతమైన రాగా ఉన్నతమైన స్థలమునకు పోవుచున్న సమూయేలు వారికి ఎదురుపడెను. 15 సౌలు
అచ్చటికి రేపు వచ్చునని యెహోవా సమూయేలునకు తెలియజేసెను. 16 ఎట్లనగా – నా జనుల మొఱ్ఱ నా
యొద్దకు వచ్చెను, నేను వారిని దృష్టించి యున్నాను; కాగా ఫిలిష్తీయుల చేతిలోనుండి నా జనులను విడిపించుటకై
నా జనులైె ఇశ్రాయేలీయుల మీద వానిని అధికారినిగా అభిషేకించుటకుగాను రేపు ఈ వేళకు నేను బెన్యామీను

దేశములో నుండి ఒక మనుష్యుని నీ యొద్దకు రప్పించుదును. 17 సౌలు సమూయేలునకు కనబడగానే యెహోవా
– ఇతడే నేను నీతో చెప్పిన మనిషి ఇదిగో ఇతడే నా జనులను ఏలునని అతనితో సెలవిచ్చెను. 18 సౌలు
గవినియందు సమూయేలును కలిసికొని – దీర్ఘదర్శకుని యిల్లు ఏది? దయచేసి నాతో చెప్పుమని అడుగగా 19
సమూయేలు సౌలుతో – నేనే దీర్ఘదర్శకుడను, ఉన్నతమైన స్థలమునకు నాకు ముందు వెళ్లుడి, నేడు మీరు నాతో
కూడ భోజనము చేయవలెను, రేపు నీ మనస్సులో నున్నదంతయు నీకు తెలియజేసి నిన్ను వెళ్లనిచ్చెదను. 20
మూడు దినముల క్రిందట తప్పిపోయిన నీ గార్దభములను గూర్చి విచారపడకుము, అవి దొరికినవి. ఇశ్రాయేలీయుల
అభీష్టము ఎవరి యందున్నది? నీ యందును నీ తండ్రి యింటి వారియందును గదా అనెను. 21 అందుకు సౌలు
– నేను బెన్యామీనీయుడను కానా? నా గోత్రము ఇశ్రాయేలీయుల గోత్రములలో స్వల్పమైనదికాదా? నా యింటివారు
బెన్యామీను గోత్రపు ఇంటివారందరిలో అల్పులు కారా? నాతో ఈలాగున ఎందుకు పలుకుచున్నావు? అనెను. 22
అయితే సమూయేలు సౌలును అతని పనివానిని భోజనపు సాలలోనికి తోడుకొనిపోయి, పిలువబడిన దాదాపు
ముప్పదిమందిలో ప్రధాన స్థలమందు వారిని కూర్చుండబెట్టి 23 పచనకర్తతో – నేను నీ దగ్గరనుంచుమని చెప్పి
నీ చేతికి ఇచ్చిన భాగమును తీసికొని రమ్మనగా 24 పంచకర్త జబ్బను దానిమీద నున్నదానిని తీసికొనివచ్చి సౌలు
ఎదుట ఉంచగా సమూయేలు సౌలుతో ఇట్లనెను – చూడుము, మనము కలిసికొను కాలమునకై దాచియుంచబడిన
దానిని నీకు పెట్టియున్నాడు, జనులను పిలిచితినని నేను పచనకర్తతో చెప్పినప్పుడు ఇది నీ కొరకుంచవలసినదని
చెప్పితిని. ఆ దినమున సౌలు సమూయేలుతో కూడ భోజనము చేసెను. 25 పట్టణస్థులు ఉన్నతమైన స్థలముమీద
నుండి దిగుచుండగా సమూయేలు సౌలుతో మిద్దెమీద మాటలాడుచుండెను. 26 మరునాడు తెల్లవారునప్పుడు
సమూయేలు – మిద్దెమీదనున్న సౌలును పిలిచి నేను నిన్ను సాగనంపుటకై లెమ్ము అని చెప్పగా సౌలు లేచెను.
తరువాత వారిద్దరు బయలుదేరి 27 ఊరి చివరకు వచ్చుచుండగా సమూయేలు సౌలుతో – మనకంటె ముందుగా
వెళ్లుమని యీ పనివానితో చెప్పుము; దేవుడు సెలవిచ్చినది నేను నీకు తెలియజెప్పువరకు నీవు ఇక్కడ నిలిచి
యుండునననెను; అంతట వాడు వెళ్లెను.